# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ ఆదివారం, 08 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 125 పేజీలు 08 వెల : 6/-


## మాట మార్చడమే

# మీ విధానమా రేవంత్?

- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం మోసం చేయడం
- అసెంబ్లీ సమావేశాల్లో బాధితుల గొంతు వినిపిస్తాం
- ప్రభుత్వాన్ని నిలదీసి సమస్య పరిష్కరించే వరకు బిఆర్ఎస్ పోరాటం
- మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన ట్రిపుల్‌ఆర్ బాధితులు, రైతులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నాడు ఫార్మా సిటీ అన్నారని, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారని విమర్శించారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే ట్రిపుల్ ఆర్ రోడ్డు అలైన్‌మెంటును మారుస్తామన్నారని, ఇప్పుడేమో మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి..మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్ధతా అని నిలదీశారు. శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని ఆయనకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు.

మిగతా 8లో..

# యాసంగిలోనూ సన్నాలే వేయండి

## నల్లగొండ బహిరంగ సభలో సీఎం రేవంత్

- బీఆర్ఎస్, కేసీఆర్‌ని నకలు కొడుతున్న ఈటల, కిషన్‌రెడ్డి
- దొంగల సోపతితో దొంగల బండి ఎక్కొద్దు
- కేసీఆర్.. అధికారం ఉంటే ఉ ప్పొంగడం లేకుంటే కుంగిపోవడం తగదు
- మేం మీలా కాదు.. విపక్షంగా పోరాడాం
- దుష్ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలి
- మూసీ ప్రక్షాళన చేసి తీరతాం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

యాసంగిలోనూ రైతులు సన్న ధాన్యమే సాగు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎంత సన్న ధాన్యం పండించినా ప్రభుత్వమే కొంటుందని, అంతేకాకుండా క్వింటాకు రూ.500 బోనస్ కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో వరి వేస్తే ఉ రేనని చెప్పి రైతులను ఇబ్బంది పెట్టారని, కానీ తాము వరి వేయాలని, సన్న వడ్లే పండించాలని చెబుతున్నామని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి హాస్టళ్లలో, గురుకులాల్లో పిల్లలకు సన్న బియ్యమే పెడతామని చెప్పారు. ఇక్కడ పండిన సన్న బియ్యమే మన పిల్లలకు పెడదామని అన్నారు. ప్రధాని మోదీనీ సవాల్ చేస్తున్నా. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యంలో ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. మీ పార్టీ 23 ఏళ్లుగా అధికారంలో ఉన్న, మీరే స్వయంగా 13 ఏళ్ల పాటు సీఎంగా ఉన్న గుజరాత్‌లో ఇలా ఇచ్చారా? మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఒక్క ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలి చ్చినట్లు నిరూపించగలరా? అలా నిరూపిస్తే, నేను ఢిల్లీ నడిబొడ్డున నిలబడి మీకు క్షమాపణ చెబుతా"

మిగతా 8లో..

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి..

## కెసిఆర్‌కు పొన్నం ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈ నెల 9న సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయనున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తోంది. విగ్రహావిష్కరణకు రావాలని పలువురు ప్రముఖులకు ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్‌ను కలిసి ఈ నెల 9న జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కోరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆహ్వానపత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. అలాగే గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతోపాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించారు.

### కేసీఆర్‌కు ఆహ్వానపత్రం అందజేసిన మంత్రి పొన్నం:

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ కలిశారు. ఆయనతో సుమారు గంట 15 నిమిషాల పాటు భేటీ అయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన వేడుకలకు రావాలని కేసీఆర్‌కు పొన్నం ప్రభాకర్ ఆహ్వానపత్రం అందజేశారు. ఆయనతో పాటు ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్ , ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు ఉన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ ప్రభుత్వం తరపున తాను, ప్రోటోకాల్ అధికారుం కలిశామని, తెలంగాణలో అందరినీ గౌరవించాలనేది మా పార్టీ తీసుకున్న నిర్ణయమని పొన్నం ప్రభాకర్ తెలిపారు. లంచ్ టైంలో వచ్చాము కనుక కేసీఆర్ లంచ్ చేయమంటే చేశామని, తమ భేటీలో ఎటువంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదన్నారు. తాము అందరినీ ఆహ్వానిస్తున్నామని, కేసీఆర్ వస్తారా? రారా అన్న నిర్ణయంచర్చించి తీసుకుంటారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఆహ్వానించిన మంత్రి పొన్నం:

మరోవైపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ కలిశారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కూడా రావాలని కిషన్‌రెడ్డికి మంత్రి పొన్నం ఆహ్వానపత్రికను అందచేశారు.

### రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఆహ్వానం:

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని కలిసి ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రోటోకాల్ అధికారి వెంకట్ రావు, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఆహ్వానించారు.

# ఘోర ప్రమాదం.. ఐదుగురు యువకులు మృతి

- ఐదుగురి యువకుల ప్రాణాలు తీసిన కల్లు కోరిక!!
- అర్ధరాత్రి జలాల్ పూరు చెరువులో దూసుకుపోయిన షిఫ్ట్ డిజైర్ కారు
- మద్యం మత్తులో చెరువులో మునిగిన కారు అద్దాలు పగలగొట్టి ప్రాణాలతో బ్రతికిన మణికంఠ
- మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో తల్లడిల్లిన భువనగిరి ఏరియా ఆసుపత్రి.
- భువనగిరి ఏరియా ఆసుపత్రిలో శవాల పోస్ట్‌మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగింత
- చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఉజ్వల భవిష్యత్తు కలిగిన వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు హైదరాబాద్ ఎల్బీనగర్ లో తమ స్నేహితులతో విందులో పాల్గొని యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్ పురం గ్రామానికి షిఫ్ట్ డిజైర్ కారులో శుక్రవారం అర్ధరాత్రి ఆరుగురు స్నేహితులు బయలుదేరారు. బయలుదేరేముందు తమ స్నేహితులతో ఎల్బీనగర్ లో విందు చేసుకున్నారు. కారులో వారందరూ జలాల్ పురం, జూలూరు గ్రామాలలో తెల్లవారుజామున ఈతకల్లు కోసం బయలుదేరారు. అప్పటికే ఇందులో మందు సేవించి ఉన్నవారు జలాల్ పూర్ చేరుకుని వారికి ఆకలి కావడంతో తిరిగి కొత్తగూడెం రోడ్డుకెళ్ళి, హైవేరోడ్ పై కలిగిఉన్న ధాబాలలో డిన్నర్ తో పాటు మందు సేవించి పోచంపల్లి మండలం జలాల్ పురం గ్రామానికి చేరుకునేందుకు బయలుదేరారు. అప్పటికే ఫుల్ మద్యం మత్తులో, అతివేగంతో కారు నడుపుతున్న అతను జలాల్ పురం గ్రామ శివారులోని యమపురి చెరువు మూల మలుపులో వారి కారు అదుపు తప్పి పల్టీలు కొట్టి చెరువుల దూసుకుపో యింది. అప్పటికే కారు అద్దాలు లాక్ చేసి ఉండటంతో వారితోపాటు ప్రయాణం చేస్తున్న మణికంఠ తన ప్రక్కనున్న కారుడోర్ అద్దాలు పగలగొట్టి బయటికి రావడంతో చెరువు నీరు కారు లోపలికి చేరుకోవడంతో మద్యం మత్తులో ఉన్న 5గురు యువకులు కారులోనే ఊపిరాడక జల సమాదులయ్యారు.ప్రాణాలతో బయటపడ్డ మణికంఠ దారిన పోయే కార్లను తెల్లవారుజామున ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ ఎట్టకేలకు ఒక కారు అతను ఆపి విషయం తెలుసుకున్నాడు. అతను పోచంపల్లికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న పోచంపల్లి పోలీసు హుటా హూటిన సంగటనా స్థలాన్ని చేరుకొని చెరువులో మునిగిపోయిన కారును వెలికి తీసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. తాళ్లతో కారు వెనుక భాగం బంపర్ల కు తాళ్లనుకట్టి బయటికి లాగారు. శవాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈలోగా చౌటుప్పల్ ఏ సి పి మధుసూదన్ రెడ్డి కారు నుంది బ్రతికి బయటపడ్డ మణికంఠకు ఆల్కోహాల్ టెస్ట్ నిర్వహించగా అతనికి మద్యం మత్తు యాభై ఏడు పాయింట్లు చూపించిందని ఏసిపి మధుసూదన్ రెడ్డి తెలిపారు.

### మృతుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి

1.విఘ్నేష్ , తండ్రి పేరు సత్య నారాయణ్.(జర్కిన్ వేసుకున్న వ్యక్తి(ఆర్ టి సి కండక్టర్ రిటైర్డ్) స్వగ్రామం కొంపల్లి కృనుగోడు మండలం. ఉండేది ఎల్ బి నగర్ ఆర్టీసీ కాలనీ,

2.మృతుడు వినయ్ తండ్రి, జెల్ల వెంకటేష్ , స్వగ్రామం బోగారం, రామన్న పేట మండలం. ఉండేది హైదరాబాద్ సిరీస్ కాలనీ, తండ్రి ఆర్ టీ ఏ ఏజెంట్ గా పని చేస్తున్నాడు.

3.మృతుడు బాలు(అసలు పేరు అక్ష్యయా చారీ )స్వగ్రామం వలిగొండ మండలం సంగెం, తల్లి దండ్రులు నరసింహ చారీ - విమల కుమారుడు బాలు. వీరు ఎల్ బి నగర్ లో నివాసం

వడ్రంగి పని చేసుకుంటూ జీవిస్తున్నారు, తల్లి ప్రైవేట్ కంపనీ లో జాబ్ చేస్తుంది. ఇద్దరు కొడుకులలో బాలు చిన్న వాడు.

4. మృతుడు చిగుళ్ల వంశి గౌడ్, బాడ మైలారం, ములుగు మండలం సిద్దిపేట, ఎల్ బి నగర్లో సెటిల్ అయ్యారు. మృతుడు డ్రైవర్ గా పని చేస్తున్నాడు.

తండ్రి ఆటో డ్రైవర్.

5 మృతుడు ఇంద్ర పల్లి హర్షవర్ధన్ తండ్రి పేరు శ్రీనివాస్, మధుర వాణి, ఎల్ బి నగర్ లోకల్, మృతుడు ఇంటర్ డిస్ కంటిన్యూ, తండ్రి డ్రైవర్.వీరిలో ఇద్దరు యువకులు సాఫ్ట్వేర్ చేస్తుండగా ముగ్గురు విద్య అభ్యసించే వారిని తెలిసింది. వారి మరణ వార్తను విన్న కుటుంబ సభ్యులందరూ భువనగిరి ఏరియా ఆసుపత్రికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపింపసాగారు. వారి కన్నీటి ధారలతో కూరుకున్న రోధనలతో ఏరియా ఆస్పత్రి కంటతడి పెట్టింది.చూపరుల హృదయాలను కదిలించి వేసింది.ఎంతో భవిష్యత్తు కలిగిన యువకులు మద్యం మత్తులో కేవలం ఈత కల్లు కోసం అర్ధరాత్రి వేళ మారుమూల గ్రామాలకు రావడం ఏంటని మథన పడసాగారు. ఈ మేరకు పోచంపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.




### జలాల్‌పురం చెరువు మలుపు రోడ్డు యమపురికి దారి

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కల్పించుకొని రోడ్డు సరిచేయాలని ప్రజల విన్నపం. చేనేత వస్త్రాలకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన పోచంపల్లి... కొత్తగూడెం ఆర్ అండ్ బి రోడ్డును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయంలో డబల్ రోడ్డు గా నిర్మించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు అప్పట్లో జలాల్ పురం చెరువు యమపురి మూలమలుపు గా పిలువబడేది. ఈ ప్రాంతంలో గతంలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకోవడంతో వాహన చోదకులు ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అప్పటినుంచి జలాల్ పురం పెద్ద చెరువు మూల మలుపుకు డెత్ కార్నర్ గా పిలుచుకునేవారు. అయితే డబల్ రోడ్డు వేసేటప్పుడు ఆర్ అండ్ బి అధికారులు జలాల్ పురం చెరువు మూలమలుపును తొలగించి స్టేట్ రోడ్ వేయకపోవడంతో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆర్ అండ్ బి అధికారులు చోద్యం చూస్తున్నారు, వారి నిర్లక్ష్య వైఖరి కారణంగా ఇప్పటివరకు ఎందరో ప్రయాణికులు తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవడం జరిగిందని గ్రామస్తులు తెలుపుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లికి ఎందరో విదేశాల నుండి సందర్శకు రావడం, ఈ మలుపు వద్ద అతి జాగ్రత్తగా డ్రైవ్ చేయడంతో బ్రతికి పోతున్నారు. అంతేగాక ఆర్ అండ్ బి అధికారులు ప్రమాదాలను సూచించే బోర్డులను కూడా నాటకపోవడం వారి అశ్రద్ధకు, వారి మొద్దు నిద్ర సూచిస్తుంది. ఈ ప్రమాదకర పరిస్థితులలో ఇప్పటికైనా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జలాల్ పూర్ చెరువు కట్ట డెత్ కార్నర్ను పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించి ఈ ప్రాణాంతక మూల మలుపు రోడ్డును సరి చేసేందుకు కృషి చేస్తే భవిష్యత్తులో మరెందరో ప్రయాణికులు తమ ప్రాణాలు కాపాడుకోగలిగిన వారవుతారని కోరుతున్నారు.

## విగ్రహం పేరుతో ప్రజల ఆత్మగౌరవనికి అవమానం

### బిఆర్‌యస్ రాష్ట్ర నాయకులు నీళ్ళ లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



రాష్ట్ర సచివాలయం ముందు ఏర్పాటు చేసే తెలంగాణ తల్లి విగ్రహనికి తెలంగాణ ప్రజల సంస్కృతికి ఆనవాలు అయినటు వంటి బతుకమ్మను లేకుండా చేసి తెలంగాణ యావత్ సమాజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తుదని బి ఆర్ యస్ రాష్ట్ర నాయకులు నీళ్ళ లింగస్వామి అన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి ఒక చేతిలో బతుకమ్మ బదులు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుని ఉంచారని లింగస్వామి పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వ తీరుని ఖండిస్తూ,ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని అన్నారు.

## మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్ మరణం కాంగ్రెస్‌కి ఒక చీకటి రోజు

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం గజం శ్రవణ్



నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్ శనివారం అనారోగ్యం కారణంగా మృతి చేందారు. ఈ నేపథ్యంలో నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి సంతాపం వ్యక్తం చేస్తూ,పుష్పగుచ్ఛము ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ వంగూరు సత్తయ్య యాదవ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్,తుంబాయి తండా మాజీ సర్పంచ్,జరుపుల కవిత జగన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,జక్కడి మెగా రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, చిలువేరు అంజయ్య,జక్కర్తి రాజు,బొమ్మరబోయిన రవి కుమార్, అంతటి ఇస్తారు గౌడ్, ఉప్పల రాజయ్య, జక్కా నాగ భూషణం, శ్రీరాముల మైసయ్య,కార్లపాటి వెంకటేశం గుప్తా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెగావాత్ రెడ్డి నాయక్,మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,గునిగంటి రాజు గౌడ్,ఉష్కాగుల సాయిబాబా,బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని యాదయ్య ,కట్ట రాములు,అంద యాదయ్య యాదవ్, గుండమల్ల బలరాం,పాశం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ఊరురా సంబరాలు

టైమ్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణలో తుంగతుర్తి మండలం. అన్నారం. కరివిరాల. కొత్తగూడెం. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూలు,రైతుకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్,స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు,ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో.గ్రామపంచాయతీ సెక్రటరీలు. రమేష్ . నాగరాజు. మాజీ సర్పంచ్, అనుక్, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్, దప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది, మూడుగ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశమంత ఎత్తులో నిలబెట్టుకున్న అంబేద్కర్ విగ్రహం..

# వర్ధంతి రోజు అనాధల వదిలేసిన రేవంత్ సర్కార్..

### టిఎమ్ఎస్ఎస్ మండల అధ్యక్షులు రాకేష్ మాదిగ...

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి రోజున రాజ్యాంగ నిర్మాతకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా అవమానించింది అని తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం చౌటుప్పల్ మండల అధ్యక్షులు ఊదారి రాకేష్ మాదిగ అన్నారు. సగర్వంగా రాష్ట్ర రాజధాని నడిబొడ్డున కొలువుదీరిన భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కనీసం పూలతో అలంకరించాలని సోహి కూడా సర్కార్కు లేకుండా పోయింది. డిసెంబర్ 6 ఆయన వర్ధంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పిస్తుంటే ఆకాశమంత ఎత్తులో అంబేద్కర్ విగ్రహాన్ని నిలబెట్టుకున్న తెలంగాణ మాత్రం అంటరాని వాడిలా అనాధల కదిలేసింది అని దశాబ్దాల క్రితం దళితులను ఎలాగైతే అంటరాని వారిలా ఉరవతల ఉంచారో ఇప్పుడు అంబేద్కర్ విషయంలోనూ సర్కార్ అలాగే వివరించింది అని రాష్ట్ర రాజధాని నడిబొడ్డునున్న ఆయన వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడే నక్లస్ రోడ్డులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నప్పటికీ అంబేద్కర్ విగ్రహానికి మాత్రం అంజలి ఘటించలేదు. అంబేద్కర్ విగ్రహానికి అలంకరణ చేయపోగా అక్కడికి ఎవరు వెళ్లకుండా వందలాదిగా పోలీసులు మోహరించారు.దూరం నుంచి చూసి దండం పెట్టుకుందామని అక్కడికి వెళ్లిన వారిని కూడా పోలీసులు వెళ్లగొట్టారు అంబేద్కర్ కు దర్శించుకుంటామని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్లు కూడా దూరం నుంచే దండం పెట్టుకొని నిరాశతో వెను తిరగడం విశేషం అని ఆయన అన్నారు.

## ప్రజా పాలన కాదు.. దగా పాలన

### తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



రాష్ట్రం లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన అని చెప్తూ దగాపాలన చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలంగా ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ పూర్తిగా నెరవేర్చలేదని.. ప్రజలు హామీల విషయం లో నిలదీయకుండా ఉండేందుకే విజయోత్సవాలు జరుపుతున్నారని.. ప్రభుత్వం మీద ప్రజలు తీవ్ర అసంత్రప్తితో ఉన్నారని. ఎన్నికలముందు ఇచ్చిన ఆరు గ్యారాంటిలలో మొదట మాహిళలకు 2500ఆర్థికసహాయం.సబ్సిడీ గ్యాస్. ఆడపిల్లలకు స్కూటీలు..నాలుగువేలు ఆసరాపెన్షన్ పెంచక పోవడం. ఒక కొత్త పెన్షన్ కూడా ఇవ్వకపోవడం. రైతులకిచ్చిన హామీల్లో 2లక్షలు రుణ మాఫీ అసంపూర్తిగా చేయడం. రైతుభరోసా. రైతుబీమా ఇవ్వకపోవడం. ప్రకటన లకే పరిమితమైన ఇందిరమ్మ ఇండ్లు.. నిరద్యోగ భృతి. విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వక పోవడం.. గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిషన్ వల్ల ఆస్పస్తకు గురై ఆసుపత్రులో చేరడం. కొంతమంది పిల్లలు చనిపోవడం లాంటి పరిస్థితులను ప్రజలు ప్రశ్నిచకుండా ఉండేందుకు. ప్రజలను మభ్య పెట్టేందుకు విజయోత్సవాలపేరుతో కాలయాపన చేస్తుంది.. సంక్షేమం తో పాటు. అభివృద్ధి కుంటుపడింది. తుంగతుర్తి నియోజకవర్గకేంద్రం లో గత ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి మంజూరి చేస్తే నిర్మాణ పనులు ఆపివేసినందుకు విజయోత్సవాలు చేసుకుంటున్నారా.. గత ప్రభుత్వం లో మంజూరి ఇచ్చిన తుంగతుర్తి గ్రామ కేంద్రం లో డబుల్ రోడ్డు.. తుంగతుర్తి...రావుల పెల్లి రోడ్డు పనులు ప్రారంభించనందుకు విజయోత్సవాలు చేస్తున్నారా.. ఈ విధంగా నియోజకవర్గం మొత్తం వెనుక బాటుకు గురిచేస్తూ అంత్తర్ గత కొట్లాటలతో. ప్రజలను వంచిస్తూ మరోసారి అన్నివర్గాలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలనే రాజకీయ ఎత్తుగడలతో కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడం.. తెలంగాణ గీతాన్ని మార్చడం.. ప్రతి పక్ష బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల మీద కక్ష సాధింపు చెర్యలు.. అక్రమ అరెస్టులు.. ఇవేనా మీ ఏడాది పాలన విజయాలు.. అందుకే ప్రజల ఇసడింపులను పక్కదారి పట్టించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగానిరాములుగోడ్.. తునికి సాయిలు. మండల నాయకులు గుడిపాటి వీరయ్య. కడారి దాసు. ఉప్పుల నాగమల్లు. సుధాకర్. గోపగాని వెంకన్న..

## తర్క కాశ సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకి వినతి పత్రం అందచేసిన ఎస్కే బడేసాబ్

టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



తర్క కాశ సమస్యల పై శనివారం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందజేసిన తుర్కకాశ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్కే బడే సాబ్. అనంతరం ఆయన మాట్లాడుతూ తర్క కాశ ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తుర్క కాశ యువతకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు కల్పించాలని అదేవిధంగా తర్కకాష కార్మికులకు 45 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పించాన్ ఇవ్వాలి అని తర్క కాశ గ్రామాలను, గూడాలను దత్తగా తీసుకొని ప్రభుత్వం అభివృద్ధి చెందేల కృషి చేయాలని కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తర్క కాశ కార్మికులకు హెల్త్ కార్డులు ఏర్పాటు చేయాలని రాబోయే అసెంబ్లీ సమావేశాలలో తుర్కకాశ సమస్యలపై మాట్లాడాలని శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కోరడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గంటిల పద్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకొని స్ఫూర్తి కళాశాల విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000/- ఆర్థిక సహాయం అందజేత, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం చేతులమీదుగా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, చిలువేరు ముత్యాలు, ఉప్పల శ్రీను, ఎడ్ల సత్తయ్య, చిలువేరు శంకర్, సోమన బోయిన చంద్రశేఖర్, చిలువేరు వెంకులు, చిలువేలు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకి అన్నదానం చేసిన సూరేపల్లి శివాజీ

టైమ్స్ అఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



సంస్థాన్ నారాయణపురం గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ మణికంఠ సన్నిధానం లో దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు నార్యపురానికి చెందిన బిజెపి నాయకులు సూరెపెల్లి వెంకటేశం శివాజీ,బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి,ధర్మపత్ని శాంత అన్నప్రసాద దాతగా నిలిచారు. వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము. పోరాటం చేస్తుంది.

## కెజిబివిలో మెను పాటించాలి



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మెను పాటించాలని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల వరసగా వస్తున్న కథనాల నేపథ్యంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి స్పందించి వెంటనే కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి సమస్యల పట్ల విచారణ చేయాలని కోరినట్లు చెప్పారు బాలికలకు మెను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని కోరారు. పాఠశాల భవనం చిదిలవస్థకు చేరిందని నూతన భవనం నిర్మాణం చేయాలని తరగతి గదులు సరి పోవడం లేదని ప్రస్తుతం పాఠశాలలో సుమారు 210 మంది ఉన్నారని సరి పడ మరుగు దొడ్లు లేవని నీటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని విద్యార్థినిలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలుగు వీరన్న, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం రామ్ రెడ్డి, యల్లా రెడ్డి హన్మారెడ్డి, బొడ్డు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి వాము దగ్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె మండల కేంద్రంలో శనివారం యంపిడిఓ కార్యాలయం వెనుక ఉన్న ఐతబోయిన జగ్గయ్య కు చెందిన గడ్డి వాము సుమారు రెండు గంటల ముప్పై నిమిషాల సమయం లో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాము ను కాలబెట్టినట్లు జగ్గయ్య వాపోతు తెలిపారు.



## సూర్యాపేట జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరు పై హర్షం

### భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### మల్లెపాక సాయిబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తెలంగాణ వ్యాప్తంగా ఏడు నవోదయ పాఠశాలలు మంజూరు చేయడంపై భారతీయ జనతా పార్టీ హర్షం వ్యక్తం చేస్తూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గత కేంద్ర ప్రభుత్వాలు ఒక్క నవోదయ పాఠశాల మంజూరు చేయనప్పటికీ నరేంద్ర మోడీ గారు చొరవ తీసుకొని కేంద్రీయ నవోదయ పాఠశాలల్ని తెలంగాణలో నెలకొల్పడం సంతోషదాయకమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. జిల్లాకు మంజూరు అయినటు వంటి నవోదయ పాఠశాలను వెనుకబడినటువంటి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, మాజీ ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య, మాజీ సర్పంచ్ అంబటి రమేష్ , రఫీక్, ఎల్లబోయిన బిక్షం, కత్తుల నరేష్, నాగరాజు, సాయికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శిగా మడుపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన- మడుపల్లి గోపాల్ రావు కార్యకర్త దశ నుండి చింతకాని మండల కార్యదర్శి గా ఎన్నో సంవత్సరాలు కార్యకర్తలకు అండగా నిలబడి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన మడుపల్లి గోపాలరావు చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామంలో పుట్టిన మడుపల్లి గోపాలరావు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
08-12-2024


# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**జనవరిలో ఇందిరమ్మ ఇండ్లు**

**నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి రైతు రుణమాఫీని ఒకే దఫాలో రెండు లక్షల రూపాయల రైలు రుణమాఫీ చేసి, రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో ఒక కోటి 20 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, ఒక కోటి 57 లక్షల ఈజీఎస్ నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పొన్నారంలో 25.89 లక్షలతో సిసి రోడ్లు, పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను జనవరి నుంచి అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని, దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, చిర్రకుంట మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య, సీనియర్ నాయకులు పెంచాల రాజలింగు, మాసు సంతోష్, మాజీ సర్పంచ్లు కమల మనోహర్రావు, నర్సింగ్, తిరుపతి, గోదారి రాజేష్, ఆసంపల్లి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో సుమారు 13కోట్లు నగదు జమ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలో 315 వరిధాన్యం కొనుగోలుతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 13 కోట్ల 67 లక్షల రూపాయల నగదును సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాలతో 14 వేల 191 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 1 వేయి 859 టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 914 మంది రైతుల ఖాతాలలో 13 కోట్ల 67 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు.

## పేద ప్రజలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

**పేదింటి అమ్మాయి వివాహానికి సహాయం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ అండగా నిలిచి, వారికి ఏదో ఒక రూపకంగా సహాయం అందిస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ తెలిపారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణం పేద కుటుంబమైన బోడ రవి, మణమ్మ దంపతుల కుమార్తె వివాహానికి సొసైటీ ఆధ్వర్యంలో శనివారం సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో సేకరించిన బీరువాను, బియ్యాన్ని శనివారం రవి, మణమ్మ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా అజీమొద్దీన్ మాట్లాడుతూ, బోడ రవి, మణమ్మ దంపతులకు ఇద్దరు సంతానం అని, కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించే వారి కుమార్తెకు వివాహం నిశ్చయం కావడంతో ఆమె వివాహానికి సొసైటీ ఆధ్వర్యంలో సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు సొసైటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు నదిపాట రాజు, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, ఎండి జావిద్ పాషా, ఎర్రబెల్లి రాజేష్, అన్వేష్ లు పాల్గొన్నారు.

## చిత్తాపూర్ బస్సును పునరుద్ధరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మంచిర్యాల నుండి చిత్తాపూర్ వెళ్లే టిజిఆర్టిసి బస్సును పునరుద్ధరించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివ కుమార్,పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజకుమార్ లు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ దేవపాల కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కేంద్రం నుండి మందమర్రి మీదుగా చిత్తాపూర్ వెళ్లే బస్సు గత కొన్ని రోజులుగా నడిపించడం లేదని, దీంతో మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల, ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న వందలాది మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులు పాఠశాల, కళాశాల సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాబోయే మూడు నెలలు విద్యార్థులకు అత్యంత విలువైన సమయం, పరీక్షల కాలమని, తక్షణమే ఈ విషయంపై స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, చిత్తాపూర్ బస్సును పునరుద్ధరించి, పాఠశాల, కళాశాలల సమయానికి తగినట్టుగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆసంపల్లి అఖిల్, తైదల మారుతి, వేల్పుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## విజయవంతమైన ప్రపంచ వికలాంగ వారోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం హై స్కూల్ ప్రాంగణంలో ఉన్న దివ్యాంగబాల బాలికల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యంగ వారోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి హాజరైన ఖమ్మం జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ సీఎంఓ మరియు జిల్లా దివ్యాంగబాల బాల బాలికల సమన్వయకర్త రాజశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులను చిన్న చూపు చూడవద్దని వారికి తగిన సహాయ సహకారాలు అందిస్తే వాళ్లు జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని పేర్కొన్నారు అదేవిధంగా సమగ్ర శిక్ష అభియాన్ వారు దివ్యంగ చిన్నారులకు అందజేస్తున్న అన్ని దివ్యాంగుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమానికి చింతకాని మండలంలోని వివిధ గ్రామాల నుంచి దివ్యాంగ చిన్నారులు, వారి తల్లిదండ్రులు సుమారు 85 మందికి పైగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో లచ్చగూడెం హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సుబ్బారావు, హై స్కూల్ మాథ్స్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ , మాజీ ఎంపీటీసీ శ్రీ గోవింద రావు, కొదమూరు ప్రాథమిక వైద్య కేంద్రం డాక్టర్ వి .వెంకటేశ్వరరావు , ఐకెపి భాస్కర రావు వారి సిబ్బంది, కోదుమూరు హై స్కూల్ స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ శ్రీ శివకుమార్ , వందనం ప్రాథమిక పాఠశాల స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్ జి టి నరేష్ , భవిత కేంద్రం నిర్వాహకఐఆర్పిలు కే .ఎస్ .కృష్ణారావు, బీ.దస్లి, కేర్ గివర్ ఏ లలిత కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కవికొండల సీతాంజలి జ్ఞాపకార్థం భర్త మల్లేశ్వరరావు , కుమార్తె స్వాతి, అల్లుడు మాధవ్ మనవడు సవ్యసాచి, భోజన వితరణ చేయడం జరిగింది.

## ప్రజాస్వామ్యాన్ని అవినీతి బలహీన పరుస్తుంది

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రజాస్వామ్యాన్ని అవినీతి బలహీన పరుస్తుందని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 8న అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అవినీతి అనేది అనేక శతాబ్దాలుగా సమాజాన్ని పీడిస్తున్న సామాజిక దురాచారమని, దేశంలో అవినీతి పెచ్చరిలిందని, ఇది సమాజంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని,ఆర్థిక అభివృద్ధిని అణచివేస్తుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు అంకితభావం, ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పాన్ని మరచి, లంచాల కోసం తెగపడుతున్నారని విమర్శించారు. లంచం తీసుకుంటూ, ఆదాయానికి మించి ఆస్తులు కూడపెడుతున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన ఉద్యోగం ఉంటుందనే ధీమాతో వీరి వైఖరి మారడం లేదన్నారు. అవినీతిపై నమోదైన కొన్ని కేసులు పలు కారణాలతో వీగిపోతున్నాయని, దీంతో అవినీతిపరుల్లో ధైర్యం పెరిగిపోతుందన్నారు. అధికారులతో పని చేయించుకోవడం ప్రజల తమ హక్కుగా భావించాలని, ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరగాలన్నారు. ఈకార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు ఆడెపు సురేందర్, కాగితపు సునీల్, నడిపెల్లి సునీల్ రావు లు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ బాధితులు, రైతులతో సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



ఆర్ ఆర్ ఆర్ విషయంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీని, ఎన్నికల తర్వాత మాట తప్పిన వైఖరిని ఆర్ ఆర్ ఆర్ బాధితులు వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎవరూ కూడా తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట తప్పి, నిబంధనలకు విరుద్ధంగా సర్వేలు నిర్వహిస్తున్నారని, భూసేకరణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టిస్తున్నారని బాధను వెలిబుచ్చారు.భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు.ఈ సందర్భంగా బాధితులకు ధైర్యం చెప్పి ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చాను. ఉత్తర దిక్కు ఆర్ ఆర్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గారి చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గం. ఆర్ ఆర్ ఆర్ ఏర్పాటు విషయంలో ఉత్తర భాగంలో 40 కిలోమీటర్లకు బదులుగా 28 కిలో మీటర్లను పరిగణనలోకి తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మధ్య నుండి రోడ్డు వెళ్లడం వలన మున్సిపాలిటీ రెండు భాగాలుగా విడిపోతున్నది. బాధితులు రెండు పంటలు పండించే పచ్చని పొలాలను, ఇండ్లు, ప్లాట్లను కోల్పోతున్నా ప్రభుత్వం కనికరించడం లేదు. చౌటుప్పల్ వద్ద జంక్షన్ రింగు గతంలో 78 ఎకరాల్లో ఉంటే ఇప్పుడు 184 కు పెంచడం వల్ల పేదల భూములు, ప్లాట్లు కోల్పోతున్నారు. దీనికి గాను నష్టపరిహారం కూడా తక్కువ చెల్లిస్తున్నారు. ఎంపీగా ఉన్నపుడు కోమటి రెడ్డి.బాధితులతో కలిసి ఆర్ ఆర్ ఆర్ మార్చాలని, రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నాలు చేశారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంలోనూ అలైన్మెంట్ మార్చుతామని హామీలు ఇచ్చారు.కానీ, ఇప్పుడేమో అదే పోలీసు బలగాలతో, నిర్బంధంగా రోడ్డుకు 28 కిలోమీటర్ల పరిధిలోనే సర్వే చేయించి, ఒప్పంద పత్రాల మీద సంతకాలు పెట్టాలని బలవంత పెట్టడం దుర్మార్గం. రైతులను కాదని సర్వేలు నిర్వహించడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం సిగ్గుచేటు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఏమార్చడం, మోసం చేయడం. నాడు ఫార్మా సిటీ అన్నారు, నేడు మాట మార్చి పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నారు. గిరిజనుల బిడ్డలను జైళ్ల పాలు చేశారు. నాడు ఆర్ ఆర్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్పు అన్నారు నేడు మాట మార్చి, నిర్బంధాల మధ్య భూసేకరణ కొనసాగిస్తున్నారు.రేవంత్ రెడ్డి మాట మార్చడమే మీ విధానమా? ప్రజలను మభ్య పెట్టడమే కాంగ్రెస్ పద్దతా,భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రియాంక గాంధీ ఆర్ ఆర్ ఆర్ భూములు కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పించారు.కానీ, అధికారంలోకి రాగానే బాధితుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారు. వేధిస్తూ దాడులకు దిగుతున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి హామీ అమలు చేయండి. లేదంటే బాధితుల ఆగ్రహానికి గురికాక తప్పదు.దక్షిణ దిక్కున 40 కిలోమీటర్లు పరిగణలోకి తీసుకున్నట్లుగానే, ఉత్తర భాగాన పరిగణలోకి తీసుకోవాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే భూములు కోల్పోతున్న రైతులకు సంతృప్తి కలిగేలా పరిహారం అందించి, వారి పూర్తి అంగీకారంతో భూ సేకరణ జరపాలని ఈ విషయంలో ప్రభుత్వం దిగిరాకుంటే బాధితుల పక్షాన బి ఆర్ ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరిస్తున్నాం. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బాధితుల గొంతును వినిపిస్తాం. ప్రభుత్వాన్ని నిలదీస్తాం.

# కాంట్రాక్ట్ కార్మికులు ప్రజా భవన్‌కు కదిలి రావాలి





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు డిసెంబర్ 9 లోపు వేతనాలు పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని, లేని పక్షంలో డిసెంబర్ 10న చలో ప్రజా భవన్ కు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున కదిలి రావాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన జిల్లాలోని రామకృష్ణపూర్ పట్టణంలోని సివిక్ కార్మిక అడ్డా, మందమర్రి పట్టణంలోని సివిక్ కార్మికుల అడ్డాలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నెల రోజుల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలతో పాటు గోదావరిఖని బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. డిసెంబర్ 9న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరకాలం అవుతున్న నేటికీ కార్మికుల ఇచ్చిన హామీ మాత్రం నీటి మూటలాగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విషయంలో గత పాలకులు అడుగు జాడలోనే కాంగ్రెస్ పాలకులు నడుస్తున్నారని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోవాలని దుస్థితిలో కార్మికులు కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 9 లోపు కార్మికులు వేతనాలు పెంచకపోతే ప్రజా భవనం రావడమే కాకుండా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలే కార్మికుల పోరాట కేంద్రాలుగా మలిచి, మరో ఉద్యమానికి సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంపత్, వెంకటేశ్వర్లు, అరుణ్, నరేష్, లక్ష్మి, అనిత, శారద, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

# హెచ్ఎంఎస్ పోరాటంతో పెరిగిన గ్రాట్యుటీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అకుంఠిత దీక్ష, సడలని సంకల్పంతో నేడు దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు 2016 జనవరి నుండి గ్రాట్యుటీ 20 లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్పు ఇవ్వడం జరిగిందని హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతీ రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ లు తెలిపారు. శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పదవ పేజ్ బోర్డులో గ్రాట్యుటీ 20 లక్షల రూపాయలు జనవరి 2016 నుండి ఇవ్వాల్సిన వాటిని అప్పటి జాతీయ సంఘాలైన ఏఐటియుసి, బిఎంఎస్, సిఐటియు లు 2018 నుండి ఇవ్వడానికి ఒప్పుకొని, సంతకాలు చేశాయని, దాని పై హెచ్ఎంఎస్ సంతకం చేయలేదని, ఐఎన్టీయూసీకి అందులో అర్హత లేదన్నారు. 2016 నుండి 2018 వరకు దిగిపోయిన అందరూ కార్మికులు 20 లక్షలు గ్రాట్యుటీ కోసం పోరాటం చేయడం జరిగిందని గుర్తు చేశారు. డబ్ల్యుసిఎల్ లో 2016 నుండి ఇవ్వాలని ఒప్పందం జరిగిందని, సింగరేణి అధికారులకు 2017 నుండి ఒప్పుకున్నారని, ఉ ఒప్పందంలో సింగరేణి కార్మికులకు మాత్రమే పూర్తిగా అన్యాయం జరిగిందని హెచ్ఎంఎస్ కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. నేటి కోర్టు తీర్పుతో 2016 నుండి 2018 మార్చి వరకు పదవి విరమణ పొందిన 3250 సింగరేణి కార్మికులకు అధికంగా 20 లక్షల గ్రాట్యుటీని హెచ్ఎంఎస్ సాధించిందని, ఇది హెచ్ఎంఎస్ ఘన విజయమని తెలిపారు. ఆ కాలంలో దిగిపోయిన కార్మికులు హెచ్ఎంఎస్ యూనియన్ కార్యాలయంలో సంప్రదించి, వారికి రావాల్సిన లబ్ధి పొందాలని, ఏ దగా కోరుకు ఒక పైసా ఇవ్వోద్దని సూచించారు. గ్రాట్యుటీ పెంపుకు సంబంధించిన తీర్పును గ్రాట్యుటీ కంట్రోలింగ్ అథారిటీ నిర్ధారించిందని తెలిపారు. 2016 నుండి 2018 మధ్యకాలంలో దిగిపోయిన కార్మికులకు మిగతా పది లక్షల గ్రాట్యుటీ పెంచడానికి హెచ్ఎంఎస్ కార్యాలయం తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని తెలిపారు. ఎన్సిడబ్ల్యూఏ కార్మికులే కాకుండా అధికారులు సైతం 2017 నుండి మాత్రమే లబ్ధి పొందుతున్నారని, 2016లో దిగిపోయిన అధికారులు సైతం న్యాయం చేయడానికి హెచ్ఎంఎస్ సిద్ధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి, అశోక్ కుమార్, శ్రీనివాస్, రిటైర్డ్ కార్మికులు శంకర్రావు, కొండి కనకయ్య, స్వామి, పానాల వీరయ్య, రావికంటి మల్లేశం, బషీర్ లు పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధికి ప్రతి ఉద్యోగి పాటుపడాలి



ఏరియా జిఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో పనిచేసే ప్రతి ఉద్యోగి తమ హాజరు శాతాన్ని పెంచుకోవాలని, భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచి, సింగరేణి అభివృద్ధికి ప్రతి ఉద్యోగి, అధికారి పాటుపడాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్లో ఏరియాలోని శాంతిఖని, కేకే 5, ఆర్కే ఓసిపి, కేకే ఓసిపి గనులలో కనీసం వంద మాస్టర్లు చేయని గైర్హాజరు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టమని, గతంలో మన తల్లిదండ్రులు ఉద్యోగం చేసే సమయంలో ఉన్న పరిస్థితులు సింగరేణిలో ప్రస్తుతం లేవని తెలిపారు. సింగరేణి కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడా లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఇప్పటినుండి అయినా ఉద్యోగులు ప్రతినెలా తప్పకుండా 20 మాస్టర్లు చేయాలని తెలిపారు. నేటి కౌన్సిలింగ్ కు 102 మంది గైర్హాజరు ఉద్యోగులకు గాను 55 మంది గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఎండి అబ్దుల్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ ఎస్ఈ జయప్రకాష్, సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ జయవాణి, డివైపిఎం విశ్రాంత్, ఆయా గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వివేక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని కాసీపేట మండలం కాసీపేట గ్రామంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేత సామాజిక కార్యకర్త బన్న లక్ష్మణ్ దాస్ కుమారుడు రోషిత్ కుమార్, హిమజా ల వివాహ వేడుకలకు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ తో కలిసి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బన్నా లక్ష్మణ్ దాస్ తో తనకు, తన కుటుంబానికి ఉన్న పరిచయాన్ని, అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసెంబర్లోనే మేలైన విత్తనాలను నారు పోసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రైతులు 125 నుండి 135 రోజులు తక్కువ కాల పరిమితి కలిగి, వివిధ చీడపీడలను తట్టుకునే గుణమున్న మేలైన విత్తనాలనే ఈ డిసెంబర్ లోనే నారు పోసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి లు సూచించారు. మండలంలోని ఊరు మందమర్రి రైతులతో శనివారం నిర్వహించిన సమావేశంలో యాసంగిలో వరి విత్తనాల ఎంపిక, నారుమడి యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక ఎకరానికి రెండు గుంటల నారుమడిని, రెండు, మూడు సార్లు బాగా దున్ని చదును చేసిన తర్వాతనే 1.5 నుండి 2 మీటర్ల వెడల్పుతో, 4 నుంచి 6 ఇంచుల ఎత్తులో, పొడివాడి బెడ్లుగా తయారు చేసుకుని, నీటిని తీసివేయడానికి కాలువలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పిఎస్బి వంటి మణులు వేసుకోవాలని, వరి విత్తనాలను జీవ శిలీంద్రా నాశనీలు అయినటువంటి ట్రీకోడెర్మా లేదా సూడోమోనాస్ వంటి మందులతో విత్తన శుద్ధి చేసి, ఒకరోజు నీటిలో నానబెట్టి, నాలుగు నుంచి ఆరు రోజులు మండే కట్టిన నారును బురద నారుమడిలో అలుకుకోవాలని తెలిపారు. అదేవిధంగా మొలక అలికే సమయంలో ఒక ఎకరా నారుమడికి రెండు కిలోల డిఏపి, 1.5 కిలోల యూరియా, 0.5 కిలోల పొటాష్ వేసుకోవాలని, నారుమడిని చలి నుండి రక్షించుటకు ప్రతి రోజు సాయంత్రం నీళ్లు పెట్టి, మర్నాడు ఉదయం తీసివేయాలని సూచించారు. అదేవిధంగా చలి తీవ్రత బాగా ఎక్కువగా ఉండే రాత్రుల్లో వరి గడ్డిని పలుచగా నారుమడి పై కప్పి, ఉదయాన్నే తీసివేయాలన్నారు. నాటు వేయుటకు వారం రోజుల ముందు నారుమడిలో పలచగా నీరు ఉంచి, ఎకరానికి 750 గ్రాముల కార్బోఫురాన్ గుళికలు చల్లినట్లయితే ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు రాయమల్లు, రాజన్న, వేణు, పర్వతాలు, జయమ్మ, శ్రీనివాస్, చంద్రయ్య లు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రమణ్య స్వామి షష్టి

టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



మండల కేంద్రంలో గల హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా సుబ్రమణ్య స్వామి జన్మదినం(షష్టి)నిర్వహించినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఉదయం దంపతులు,పెళ్లి కాని వారితో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు జరిపించారు. అనంతరం ఆలయానికి శ్రీశ్రీశ్రీ మధవానంద సరస్వతీ స్వామి వచ్చి,సుబ్రమణ్య స్వామిని దర్శించుకుని,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం మాలధారణ స్వాములుకు మాజీ గురుస్వామి దయాళ్ దంపతులు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, మాలధారణ స్వాములు,పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిద్దాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను శనివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి .నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి స్థాయిలో నీరందించే విధంగా పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్స్ ంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం రాకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులు స్థానిక నాయ కులు చూసుకోవాలని సూచించారు. అనంతరం హన్మాజీపేట్ కొనా పూర్ శివారులో 12 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న గిరిజన గురుకుల (బాలిక)పాఠశాల భవన నిర్మాణ పనులనుపరిశీలించి వచ్చే జూన్ లోగా భవన నిర్మాణం పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ కు సూచించారు.పోచారం వెంట స్థానికనాయకులు,( పజాప్రతినిధులు, అధికారులున్నారు.



## క్వార్టర్ల కాలి జాగాలో మందుబాబుల హల్చల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని సోమగూడెం ఎక్స్ రోడ్ లో తాజాగా జాతీయ రహదారి వెడల్పులో సింగరేణి క్వార్టర్లు సగం మేరకు కూల్చివేయడం జరిగింది. దీనితో మొదటి వరుస క్వార్టర్లు రోడ్డు వెడల్పులో పోగా, రెండవ క్వార్టర్లు వెనుక వైపు ఖాళీ జాగా ఏర్పడటంతో రోడ్డుకు మధ్యలో గల స్థలంలో మందుబాబులు రాత్రి తాగుతూ హల్చల్ చేస్తున్నారు. దీంతో ఎప్పుడూ ఏమి జరుగుతుందనే భయంతో కార్మికులు, కార్మిక కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నాయి. ముఖ్యంగా రాత్రిపూట విధులకు వెళ్తే మందు బాబుల నుండి ఎలాంటి ఇబ్బందులు వస్తాయో అని భయంతో కార్మికులు, కార్మిక కుటుంబాలు భయాందోళన గురవుతున్నారు. ఎన్నికల సమయంలోనే కార్మికులు, కార్మికుల కుటుంబాల బాధలు నాయకులకు కనిపిస్తాయా అని కార్మిక వర్గం యూనియన్, రాజకీయ నాయకులను ప్రశ్నిస్తున్నారు. క్వార్టర్లకు రోడ్డు మార్గానికి మధ్యలో సింగరేణి యాజమాన్యం కాంపౌండ్ వాల్ నిర్మిస్తే ఆ క్వార్టర్లలో నివసిస్తున్న కార్మికులకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల సంక్షేమం కొరకు సింగరేణి యాజమాన్యం, ప్రజా ప్రతినిధులు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు స్పందించి, వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించేలా చొరవ చూపాలని స్థానిక కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.



## సీఎం కప్-2024కు పేర్లు నమోదు చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సీఎం కప్-2024 కార్యక్రమం కొరకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, దీనికై ఆసక్తిగల క్రీడాకారులు ఆన్లైన్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు శనివారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిఎం కప్-2024లో భాగంగా అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీబాల్, కబడ్డీ, కోకో, యోగ తదితరు 6 రకాల ఆటల పోటీలు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, పట్టణంలోని ఆసక్తిగల పురుషు, స్త్రీ యువ ఆటగాళ్లు తమ పేర్లనుhttps://cmcup2024.telangana.gov.inలో ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీలు మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి 12 వరకు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు పట్టణ మున్సిపల్ టిఎంసి ఇంచార్జ్ ఏ రఘురాం సెల్ నెంబర్ 9949439439 ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## జిల్లా విద్యా వైజ్ఞానిక శిబిరంలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12వ జిల్లా స్థాయి ఇన్ స్పైర్( డిఎల్ఈపిసి) 52వ జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక (ఆర్ ఎస్ బి వి పి) 2024-25 ముగింపు కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు సబ్ కలెక్టర్ కిరణ్మయి ఈ కార్యక్రమానికి మా బాన్సువాడ పట్టణంలో జరుపుకునే అవకాశం కల్పించిన జిల్లా విద్యాశాఖ శాఖ అధికారులకు స్థానికనాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. ప్రతిభను కనబర్చిన విద్యార్థిని , విద్యార్థులకు పోచారం తమ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ,జిల్లా విద్యాధికారి రాజు ,జిల్లా సైన్స్ అధికారి సిద్దిరాంరెడ్డి , పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కుషాల్ మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు,ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
08-12-2024


## జెఎన్‌టియూహెచ్‌లో సౌత్ జోన్ ఖోఖో పురుషుల జట్టు ఎంపిక



**ఎంపికైన క్రీడాకారుల ను అభినందించిన ప్రొఫెసర్ యన్ యస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో సౌత్ జోన్ ఖోఖో పురుషుల జట్టు ఎంపిక చేయడం జరిగింది. జె ఎన్ టి యూ హెచ్ హెచ్ యూనివర్సిటీ సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ యన్ యస్ దిలీప్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో సెలక్షన్ జరిగింది. డిసెంబర్ 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు లో జరిగే ఖో ఖో ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్ లో జె ఎన్ టి యూ హెచ్ జట్టు పాల్గొననున్న ట్లు ప్రొఫెసర్ దిలీప్ తెలిపారు. వివిధ కళాశాలల నుండి 180 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది..

# డ్రగ్స్ రహిత రాష్ట్రమే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం..

**యువత మంచి భవిష్యత్తు అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి..**

**సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ప్రజల బాధ్యత**

**ఎంతో ముఖ్యం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన విజయోత్సవ వేడుకల్లో భాగంగా మాదక ద్రవ్యాల నియంత్రణ,దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాల నియోజకవర్గ కోర్డినేటర్ మాజీ ఎమెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్,టిఎస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సతీష్,ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, మియాపూర్ సీఐ క్రాంతి కుమార్, సైకాలజిస్ట్ దివ్య గుప్తా హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ ఇతర పోలీస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు షీ టీమ్స్ సీఐ సునీత మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. చైర్మన్లు మాట్లాడుతూ సిఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో గంజాయి,డ్రగ్స్, అక్రమ మద్యం,సారా అమ్మకాలు, రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రత్యేక నిఘా పెట్టిందని మాదకద్రవ్యాల నియంత్రణకు ఉద్యమంలా ప్రతిఒక్కరూ కదిలిరావాలన్నారు. పోలీస్‌శాఖ అధికారులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటుందన్నారు. మాదకద్రవ్యాల సరఫరా,వినియోగించే వారి సమాచారాన్ని తెలియచేసే వారికి రివార్డులు ప్రకటిస్తామన్నారు.నియోకవర్గంలో ఆకస్మిక తనిఖీలు చేసి,మాదకద్రవ్యాల వినియోగానికి తావులేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, అనేక కాలేజ్ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు విద్యార్థిని లు, మహిళలు,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



# నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గిరిజన గురుకుల బాటను అడ్డుకోవడంపై నిరసన..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు శనివారము నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో చేపట్టిన గిరిజన గురుకుల బాటను పోలీసులు, ప్రిన్సిపాల్ అడ్డుకోవడం పై బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గిరిజన గురుకుల పాఠశాల సందర్శనకు వెళ్లిన బి ఆర్ ఎస్ నాయకులను పోలీసులు గురుకుల పాఠశాల సిబ్బంది అడ్డుకోవడంతో గిరిజన గురుకుల పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ మాట్లాడుతూ వసతి గృహాలలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కప్పిపుచ్చుకోవటానికి పోలీసులు అడుగడుగునా తమను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను లోపలికి అనుమతించకపోవడంతో అక్కడేబయటాయించారు సర్కార్కు వ్యతిరేకంగా నిదానాలు చేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మోచి గణేష్, రమేష్ యాదవ్, అఫ్రోజ్, జి నరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, డి సాయిలు,శంకర్ టి ఆర్ఎస్ సీనియర్ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు..



# తెలంగాణకు కొత్తగా 7 జవహర్ నవోదయ విద్యాలయాలు

**చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 28 జవహార్ నవోదయ విద్యాలయాలు, 85 కేంద్రీయ విద్యాల యాలు మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు ఈ నిర్ణయం వలన దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించనుంది ఈ విద్యాలయ ద్వారా సుమారుగా 82000 వేల మందికి పైగా విద్యార్థులకు ఉన్నత నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్ల డించారు వాటి వలన ఉ పాధి అవకాశాలు పెరుగుతాయి ఈ విద్యా సంస్థల ద్వారా నూతనంగా 6700 మంది ఉపాధి అవకాశాలు పెరుగుతాయి ఇందులో కేంద్రీయ విద్యాలయాల్లో 5388 ఖాళీలు, జవహర్ నవోదయ విద్యాలయాల్లో 1316 ఖాళీలు అందుబాటులోకి వస్తాయి త్వరలోనే వీటిని భర్తీ చేస్తామని అన్నారు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 28 నవోదయ విద్యాలయాల్లో తెలంగాణకు 7 జవహర్ నవోదయ విద్యాలయాలు కేటాయించడం సంతోషం ధానిలో జగిత్యాల,నిజామాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సూర్యాపేట ఈ ప్రాంతాలకు మంజూరు చేశారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని విషయం స్పష్టంగా కనిపిస్తుంది బిఆర్ఎస్ 9సంవత్సరాల పాలనలో,కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఎంతసేపు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏం చేస్తలేదని తప్పుడు ప్రచారం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల పైన దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జిల్లాస్థాయి ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో బోర్లంను గురుకుల సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలకు చెందినటువంటి మొదటి బహుమతి ఎస్. త్రిష, సిహెచ్ ఆరాధ్య, తృతీయ బహుమతివైష్ణవి, శ్రీజ, అందుకున్నారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు రాథోడ్ సంతోష్, సంధ్య, అయ్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 108 మంది ముఖ్యమంత్రి సహాయ నిది () లబ్ధిదారులకు రూ 34,47,50 (సీఎం ఆర్ ఎఫ్) లబ్ధిదారులకు 34 లక్షల 47 వేల 500 /- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు.మండలాల వారిగా సీఎం ఆర్ యఫ్ లబ్ధిదారుల వివరాలు.... బాన్సువాడ గ్రామీణ మండలం 20మంది %జవీ=ఖీ% లబ్ధిదారులకురూ5,36,000/- బాన్సువాడ మున్సిపాలిటీ 14 మంది సీఎంఆర్ఎఫ్లబ్ధిదారులకు రూ 6,16,000/-.బిర్కూర్ మండలం 14 మంది సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు రూ 3,71,000/- .నసురుల్లబాద్ మండలం 11 మంది లబ్దిదారులకు రూ 3,20,000/- మొస్రా మండలం 3గురు లబ్దిదారులకు రూ 80,000/-చందూర్ మండలం 5 గురు లబ్దిదారులకు రూ 1,69,500/- వర్ని మండలం 19 మంది లబ్దిదారులకు రూ 6,52,500/- రుద్రుర్ మండలం 13 మంది లబ్దిదారులకు రూ 3,73,500/- కోటగిరి మండలం 8 మంది లబ్దిదారులకు రూ 3,16,000/- పోతన్గల్ మండలం ఒక్కరికి రూ 13,000/- మొత్తం నియోజక వర్గం లో 108 మంది సీఎం ఆర్ ఎఫ్ లబ్దిదారులకు రూ 34,47,500/- పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ కాన్సీ టెన్సీ యూత్ అధ్యక్షునికి ఘనంగా సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ కాన్సీటెన్సీ యూత్ అధ్యక్షుడిగా బాన్సువాడ పట్టణానికి చెందిన సయ్యద్ మన్సూర్ ఎన్నికవడంతో మెహెరాజ్, సమీర్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి పూలమాల శాలువాతో మన్సూర్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీ సురేష్ షెట్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షట్కార్‌ని ఆయన స్వగృహం నారాయణ ఖేడ్లో మర్యాదపూర్వకంగా శనివారం కలిసి ఘనంగా శాలువాతో సన్మానించిన పెద్దపట్లోల దేవేంద్రరెడ్డి (బాన్స్వాడ ఉద్యమఫోరండివిజన్ ప్రధాన సలహాదారు).బోర్లం గ్రామ అభివృద్ధి వివిధ పెండింగులో ఉన్నపనుల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. బోర్లం గ్రామ అభివృద్ధికి సహకరించాలని తానుకోరినవెంటనేసానుకూలంగా స్పందిస్తూ తన ఎంపీ నిధుల ద్వారా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గుజ్జరిరంజిత్ కుమార్, మోహన్ ,శివకుమార్ ,రాము, గంగారం,తదితరులు ,పాల్గొన్నారు.

# నిరుపేదలకు వృద్ధులకు అనాధలకు అండగా నిలిచిన పిఎన్ఎం స్కూల్

**యాజమాన్యంకు అభినందనలు : ఎమ్మెల్యే కృష్ణా రావు**

**ఉచితంగా 90 క్వింటాళ్ల బియ్యం పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



నిరుపేదలకు వృద్ధులకు అనాధలకు అండగా నిలిచి పిఎన్ఎం స్కూల్ యాజమాన్యం ఆదుకోవడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి పిఎన్ఎం స్కూల్ వారి ఆధ్వర్యంలో శివానంద ఆశ్రమం, అమ్మ నాన్న ఫౌండేషన్, వైదేహి ఫౌండేషన్ వారితో పాటు మరికొన్ని ఆశ్రమాలకు పిఎన్ఎం స్కూల్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా 90 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పిఎన్ఎం స్కూల్ ఏర్పాటు నాటినుండి ప్రతి సంవత్సరం సామాజిక సేవలు అందించడంలో ముందుంటుందని వృద్ధులకు, అనాధలకు సరుకులను పంపిణీ చేయడం సంతోషమన్నారు. ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం గర్వకారణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపట్ల హనుమంతరావు, అశ్విని సుబ్బారావు, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లకు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి ని వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ను నూతనకల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అశోక్ ను తుంగతుర్తి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొంకూరి రంజిత్ ని, బొంకూరి జలంధర్ సన్మానం చేయడం జరిగింది. వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిషన్ రావు , డిసిజిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు , మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ , తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు , మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాఅధ్యక్షులు మాచర్ల అనిల్ ,గానుగుబండ మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, కలకోట్ల మల్లేష్ దేవాలయ మాజీ చైర్మన్ ముత్యాల వెంకన్న ,మండల నాయకులు రాములు,మంగళపల్లి నాగరాజు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పులి ముత్తయ్య ,తూర్పు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్ , రిటైర్డ్ హెచ్ఎం మిట్ట గడుపులో పురుషోత్తం ,మరికంటి అశోక్ ,కొండగడుపుల నవీన్, బొంకూరి వెంకన్న, దంతాలపల్లి మనోజ్,జలగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వివాహిత మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్ల మండల కేంద్రంలోని కంబాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర మీనా 25 సంవత్సరాలు తన భర్త అయినా సాయంతో కుటుంబం విషయంలో గొడవ జరగగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో చూసి ఉరి వేసుకుంది మృతురాలికి ఒక కొడుకు కూతురు సంతానం కలరు మృతురాలు తల్లి అయిన అంజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది ఘటన స్థలానికి ఎస్ఐ రాజు పరిశీలించి కేసు దర్యాప్తు చేపడుతున్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
08-12-2024


# ప్రజా ప్రభుత్వ పాలనకు ఏడాది.. తెలంగాణ పునర్నిర్మాణానికి ఇది పునాది

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్, కేపీహెచ్ బి డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్ లు సంయుక్తంగా నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరైన ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత గుప్తా, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిందని, భవిష్యత్ నాలుగేళ్లలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని, ఇప్పటికే ఎక్కడా లేని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి, సన్నాలకు బోనస్ ఇచ్చిందని అన్నారు. భారతదేశంలోనే తొలిసారి 50 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసింది. ఆరోగ్యశ్రీ రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచింది. మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకం కింద రూ. 500 వంట గ్యాస్ సిలిండర్, జీరో కరెంట్ బిల్ వంటి పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. అందుకే ఆ పార్టీని ప్రజలు ఓడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, విట్టల్ రెడ్డి, గోపిశెట్టి రాఘవేందర్, గూడెపు నాగరాజు, మేకల మైఖేల్, డివిజన్ అధ్యక్షులు, మొయినుద్దీన్, సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్లు జమీల్, ఫణి కుమార్, సుధాకర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి జహంగీర్, కూకట్ పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీం, కలికోట బాలరాజ్, మహేష్, రంగస్వామి, అంజి రెడ్డి, కనకయ్య, సుంకన్న, సంజీవ, అప్పారావు, పవన్, జిబిన్, అక్బర్, నరేష్, ఏ బ్లాక్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, రజిత, భారతమ్మ, రేష్మ, కృష్ణవేణి, బొలిశెట్టి శిరీష, వాణి, సుజాత, సుధా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు మాదిగ విద్యార్థులు సంఘటితంగా ఉద్యమించాలి

### మెక్కా సాయిమాదిగ ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఎస్సీ వర్గీకరణ అమలు చేసినతవరకు మాదిగ విద్యార్థులు సంఘటితంగా ఉద్యమించాలని ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మిక్క సాయి మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మెక్కా సాయిమాదిగ మాట్లాడుతూ... ఎస్సీ మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా ఉ ంటున్న ప్రస్తుత ప్రభుత్వము రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరుకే మాదిగల మీద ప్రేమ ఉంటుంది కానీ అది సవతి తల్లిప్రేమ అని మాదిగల ఎదుగుదల అడ్డుకుంటున్న రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు అనంతరం దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణ లో ఎస్సి వర్గీకరణ అమలు చేస్తాం అని అసెంబ్లీ సాక్షి గా చెప్పి మాదిగ నోట్లో మట్టి కొట్టిన రేవంత్ రెడ్డి మరో పక్క తెలంగాణ లో ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగల అభివృద్ధి అడ్డుకుంటున్న ముఖ్యమంత్రి కమిషన్ పేరుతో కాలయాపన చేస్తు మాదిగల పై కపట ప్రేమ చూపిస్తున్నావు భవిష్యత్ లో నీకు మాదిగల గూటం దెబ్బ రుచి చూపిస్తాం అని హెచ్చరించారు. భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ అన్న ఎలాంటిఉద్యమకార్యచరణ పిలుపు నిచ్చిన ఎంఎస్ఎఫ్మాదిగ స్టూడెంట్ఫెడరేషన్ముందుంటుందని తెలియజేయడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్సీసీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్ తో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనం దిన జీవనాలు వెళ్లదీస్తున్నామన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్, కార్యాల య సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. ప్రసాద్, కార్యదర్శి బి. రవికాంత్, యం. దివాకర్ రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్ర హం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సం ఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వెలమ కులస్తులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్యపై ఫైర్

### ఎమ్మెల్యే పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య వెలమ కులస్తులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎర్రబెల్లి సతీష్ రావు,కంచనపల్లి నాగరాజు ఆధ్వర్యంలో కూకట్ పల్లి వెలమ కులానికి చెందిన నాయకులు వీర్లపల్లి శంకరయ్య చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కు విన్నవించుకున్నారు అనంతరం ఎమ్మెల్యే శంకరయ్య దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి అనంతరం కూకట్ పల్లి ప్రధాన రహదారి పైన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే శంకరయ్య పై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వెలమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధిగా శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఒక కులాన్ని టార్గెట్ గా చేసుకొని విమర్శించారు. ఒక్క కులాలని విమర్శించి తిట్టడం పైన కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోకపోతే తమ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒకరు అమ్మను ఎంతగా ప్రేమగా చూసుకుంటారో వారి కులాన్ని కూడా అంతగానే అభిమానిస్తారని అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులాలు కు సంబంధించి రాజకీయ నాయకులు ప్రస్తావించడం మంచి పద్ధతి కాదని ఇకనైనా ఆ తీరుని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆనందరావు, ఎర్రబెల్లి వాసుదేవరావు, ఉదయ్, సోమేశ్వరరావు, ప్రభాకర్ రావు, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరం..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య క్షమాపణ లు చెప్పాలి...

### మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య వెలమ కులస్తులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు స్పందిస్తూ చాలా బాధాకరమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసిన ముఖ్యమంత్రులు ఎవరు కూడా కులాల ప్రస్తావనికి తీసుకురాకుండా అన్ని కులాల ప్రజలందరూ సమానమే అని పరిపాలనా మీద దృష్టి పెట్టి వారికి తోచిన విధంగా అభివృద్ధి చేసి ఎలక్షన్ అప్పుడు చేసిన అభివృద్ధి చెపుతూ చేయబోయే అభివృద్ధిని మేనిఫెస్టో ద్వారా పెట్టి ప్రజల దగ్గరికి వెళ్లి ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజల దీవెనలు అడిగేవారు మరి ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా చాలాసార్లు చాలా కులాల గురించి అవహేళన చేస్తూ మాట్లాడేవారు ఆయన ధైర్యం చుసుకొని షాద్ నగర్ శాసనసభ్యులు శంకరయ్య రెచ్చిపోయి వెలమ కొడుకుల్లారా అని చెప్పి వెలమ కులస్తులను చంపేస్తానని నిన్న సోషల్ మీడియా ద్వారా చూడడం జరిగింది మీ కాంగ్రెస్ పార్టీలో కూడా వివిధ కులాల వారు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు ఇలాంటి ప్రస్తావని ఎప్పుడు రాలేదు మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నప్పుడే ఇలాంటి ప్రస్తావని ఎందుకు వస్తుందో ప్రజలందరూ కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని మరి ఇలా మాట్లాడిన శాసనసభ్యులు శంకరయ్యని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, స్పీకర్ గడ్డం ప్రసాద్ గానీ ముఖ్యమంత్రి కి ఈ మాటలు వెనుక ఏమి సంబంధం లేకపోతే ఆయన మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు లేకపోతే ప్రజలకి శాసనసభ్యుల మీద గాని శాసనాలు చేసే అసెంబ్లీ మీద గాని పూర్తిగా నమ్మకం పోయి రాబోయే రోజుల్లో ఎలక్షన్స్ అంటేనే ఓటింగ్ కి రాకుండా ఉండే ప్రమాదం ఉందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అన్ని మతాలను వారిని అన్ని కులాల వారిని కలుపుకొని రాను అనుకున్న తెలంగాణను తీసుకొచ్చిన తర్వాత కూడా అన్ని మతాలవారికి, కులాల వారికి స్థలాలు, భవనాలు, కట్టించి అన్ని రకాలుగా అన్ని కులాలలో ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాలని పథకాలు కూడా పెట్టిన కేసీఆర్ నీ ఉద్దేశించి, వెలమ కులస్తులని దూషించారా ఎమ్మెల్యే శంకరయ్య చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# కాలపరిమితి ముగిసిన దుకాణాలు సీజ్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల 26 మున్సిపల్ దుకాణ సముదాయాల కాలపరిమితి ఈ సంవత్సరం మార్చ్ నెలతో ముగియడంతో శనివారం మున్సిపల్ అధికారులు సీల్ వేశారు. గత ఐదు నెలలుగా ఓపెన్ టెండర్లను వేసేందుకు దుకాణ సముదాయాలను ఖాళీ చేయాలనీ మున్సిపల్ అధికారులు మూడు సార్లు నోటీసులు ఇవ్వగా వారి వద్ద నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో పోలీసుల సహకారంతో దుకాణాలకు సీల్ వేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మేనేజర్ ఫరూఖ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై అనుచిత వాక్యాలు మానుకోవాలి

### మా నాయకులను తక్కువ చేసి మాట్లాడితే ఊరుకునేది లేదు.

### ఆర్మూర్ నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపించాలి

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి ప్రకాష్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



కాంగ్రెస్ నాయకులపై అనుచత వాక్యాలు మానుకోవాలని, మా నాయకులను తక్కువేసి మాట్లాడితే ఊరుకునేదిలేదని మాక్లూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవిప్రకాష్ అన్నారు. ఆర్మూర్ ఎం ఎల్ ఎ పైడి రాకేష్ రెడ్డి,. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తాగుబోతు అనడం ఎంతవరకు సమంజసమని, ఒక ఎమ్మెల్లే అయిఉండి, ఇలా మాట్లాడం సరికాదని, మాక్లూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అన్నారు. కేంద్రంనుంచి నిధులు తెచ్చి, ఆర్మూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపాలన్నారు. ఎన్నికల సమయంలో గ్రామానికి 10 ఇండ్లు తన సొంత డబ్బుల తో కట్టిస్తానని మాయమాటలు చెప్పి, ఇంతవరకు ఏ గ్రామాలు కూడా ఒక ఇల్లు కట్టించలేదని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి,రాజకీయంగా మంత్రులతో మాట్లాడి, డబ్బులు తీసుకువచ్చి ఆర్మూర్ ను డెవలప్ చేస్తే, నోచుకోలేక ఆయనను నిందించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. వీలైతే మీరు కూడా కేంద్రంనుండి డబ్బులు తీసుకువచ్చి, ఆర్మూర్ నియోజక వర్గాన్ని డెవలప్ చెయ్యాలని అన్నారు. అలాగే మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్, నిజాంబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, మరోసారికాంగ్రెస్ నాయకులపై అనుచితవ్యాఖ్యలు చేస్తే, రోడ్లపై కూడా నడవ నీయమని అన్నారు. కార్యక్రమంలో వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, డైరెక్టర్ కాశీనాథ్, రావు, సీనియర్ నాయకులు హాలీం , రామాగౌడ్, లక్ష్మన్, సాయిలు యాదవ్,తదితరులు పాల్గొన్నారు

# క్రీసెంట్ పాఠశాలకు ట్రైల్ బ్లేజర్ అవార్డు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణం లోని రకాస్ పేట్‌లో గల క్రీసెంట్ హైస్కూల్ కు ట్రైల్ బ్లేజర్ అవార్డు లభించింది. రాష్ట్రం లోని స్టేట్ బోర్డులో ఇరవై పాఠశాలను ఎంపిక చేశారు. బెస్ట్ అకడమీక్ ఎక్స్ లైన్స్ స్కూల్, ఎక్స్ లైన్స్ ఇన్నోవేషన్ స్కూల్ వంటి అంశాలపై పరిశీలించి అవార్డు ప్రకటించారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీర్ జావిద్ అలీ కి ట్రైల్ బ్లేజర్ అవార్డును అందజేశారు. అవార్డు లభించడం పట్ల తమకు ఆనందంగా ఉందని మీర్ జావిద్ అలీ అన్నారు.

# డిచ్పల్లి కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ రవికుమార్

### ప్రణాళిక బద్ధంగా బోధన చేసి ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి

### సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమయపాలనను పర్యవేక్షించారు. అలాగే అధ్యాపకుల విద్యా బోధనను తరగతి గదులలో స్వయంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బందితో సమావేశమయ్యారు. సమయపాలన పాటిస్తున్న సిబ్బందిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 - 25 విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలకు అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా బోధన చేసి మంచి ఫలితాలను సాధించాలని ఆదేశించారు. ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు విద్యను అభ్యాసించడంలో వెనుకబడిన బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వారు కూడా ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పేద, బడుగు బలహీన, మైనారిటీ, విద్యార్థులు అభ్యసిస్తున్నారని, మంచి విద్యా బోధన జరగాలని ఆదేశించారు. కళాశాలలో గ్రంధాలయం, సైన్స్ ప్రయోగశాలలు నిర్వహణ కోసం నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కళాశాలకు సమయపాలన పాటించడంతోపాటు ఆలస్యంగా వచ్చిన అధ్యాపకులు, సిబ్బంది పై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ చంద్ర విఠల్ తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాక్లూర్ మండల కేంద్రంలో ప్రజా పరిపాల కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌స్పెక్టర్ పివిఆర్**





**టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్**

మాక్లూర్ మండల కేంద్రంలో ప్రజాపల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్, ఛత్రపతి శివాజీ, సుభాషచంద్రబోస్ వివేకానందునికి విగ్రహాలకు పూల మాలలు వేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక సంవత్సరం లోపలనే 6 గ్యారంటిలు కాంగ్రెస్ పార్టీ అమలు పరచిందన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, క్వింటాలుకు 500 బోనాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ బసాకర్యం, 200 యూనిట్ల కరెంటు ఉచితం,ఇలాంటి హామీలు అమలుపరిచిందని, త్వరలోనే మహిళలకు 2500 రూ తమ కాథాలలో జమ చేయపడుతుందన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయలేదని అన్నారు. అలాగే మాక్లూర్ మండల అభివృద్ధి పనులకు ఐదు కోట్ల రూపాయలు త్వరలో అధిష్టానంతో మాట్లాడి తెప్పిస్తామన్నారు. కొందరికి రెండు లక్షల రుణమాఫీ కాలేదని ఆన్లైన్లో తప్పుల వల్ల, లేదా, ఆధార్కార్డు ఇతరకారాణాల ఆగియున్నాయని,అదికూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఆర్మూర్ అభివృద్ధికి మంత్రులతో మాట్లాడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తే, స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఓర్వలేక, అన్ని నేను చేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్నాడు. ఆయన కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ఆర్మూర్ కాన్స్టెన్సీ అభివృద్ధి చేస్తే,ఆయనకే పాలాబీ షేకం చేస్తామని తెలియజేశారు. ఆయన విమర్శలు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు. విమర్శలుమాని ఆర్మూ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్. నిజాంబాద్ మార్కెట్ చైర్మన్., డైరెక్టర్ వెంకటేశ్వర్రావు, సీనియర్ నాయకులు ఏనుగంటి గంగాధర్ గౌడ్. మాక్లూర్ సొసైటీ చైర్మన్ బూరొళ్ల అశోక్. మాజీ చైర్మన్ దయాకర్ రావ్. మాజీ సర్పంచ్ రాజేందర్ ,లచ్చరెడ్డి, శ్రీనివాస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి నాయకులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు

- ఆర్మూర్ మంగళం శ్రీనుగా పైడి రాకేష్ రెడ్డి
- రాష్ట్రంలో బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రత్యేక నిధులు ఎందుకు తేలేదు..?
- కుదుర్చుకున్న రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ద్వారా రావాల్సిన నిధుల గురించి మోడీ, బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడడం లేదు..?
- ఎన్నికల్లో బిజెపి పసుపు బోర్డు తెస్తామని చెప్పి ఇంతవరకు లేకుండా మోసం చేసింది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే 61, 145 కోట్ల సంక్షేమ పథకాలు అందజేశాం
- విలేకరుల సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారీ



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన హామీ ప్రకారం అన్నింటినీ నెరవేరుస్తూ సమర్థవంతంగా విజయపథంలో ముందుకెళ్తుంటే బిజెపి నాయకులు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని వేణుగోపాల చారి విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాల్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని, అందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, డ్వాక్రా మహిళల కొరకు స్టాల్స్ ఏర్పాటు, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ అందించడం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంచడం, సన్నరకం వడ్ల బోనస్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో టిఆర్ఎస్ చేసిన 7లక్షల కోట్ల రూపాయల అప్పుకు వడ్డీ కడుతునే మరొక వైపు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత చేస్తున్నా కళ్ళు కనిపించని బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఒకటిగా కూటమి ఏర్పడి లోపాయికారీ ఒప్పందాలతో బిజెపి ఎంపీలను గెలిపించాలనే ఆలోచనలతో ముందుకు వెళ్లారని, రాష్ట్రంలో బిజెపి ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నా కూడా ప్రత్యేక నిధులు తీసుకురావడం లేదని, తెలంగాణ ఏర్పాటు సమయంలో కుదుర్చుకున్న రిఆర్గనైజేషన్ యాక్ట్ ద్వారా రావాల్సిన నిధుల గురించి మోడీతో బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడడం లేదు అని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాకు అమృత్ స్కీం ద్వారా 18 ట్యాంకులతో 215 కోట్ల రూపాయలతో పైప్ లైన్ నిర్మించి ప్రతి ఇంటికి కలెక్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని, అదేవిధంగా 168 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించే దిశగా ప్రాణాలిక రూపొందిస్తుంది అని, ఎన్నికల్లో బిజెపి పసుపు బోర్డు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదని, కానీ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రెండు పత్తి పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చిరుధాన్యాల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు వినతి పత్రాలు అందించినా స్పందించడం లేదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 14.5 ఉన్న జిడిపి ఈరోజు 6.5 అయింది అంటే అది కేవలం బిజెపి చేస్తున్న అనాలోచిత కార్యక్రమాల వల్లనే అని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలోనే 61,145 కోట్ల సంక్షేమ పథకాలు చేయడం జరిగిందని, అదేవిధంగా అన్ని రంగాలను ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనతో మరి ముఖ్యంగా యువతకు సంవత్సర కాలంలోని 53 వేల ఉద్యోగాలు నియమించడం జరిగిందని, డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని స్కిల్ యూనివర్సిటీలు ప్రారంభించడం జరిగిందని, రామప్ప సర్క్యూట్ కు రేవంత్ రెడ్డి 75 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలు చేస్తుంటే ప్రజలు తమను మర్చిపోతారు ఏమో అని బిజెపి బిఆర్ఎస్ నాయకులు కేవలం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని, కానీ ప్రతిపక్షాలుగా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఆదరించి ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు. బిజెపి నాయకులు గానీ టిఆర్ఎస్ నాయకులు గానీ అధికారులతో సమీక్షలు జరిపితే అధికారులు మీకు జరిగిన అభివృద్ధిని మంజూరు చేసిన నిధుల గురించి చెప్తారని, అంతేకానీ ఏం తెలుసుకోకుండా ఛార్జ్ సీటు విడుదల చేయడం గాని విమర్శలు చేయడం గాని బిజెపి నాయకులకు తగదని వేణుగోపాలచారి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా సేవల అధ్యక్షుడు సంతోష్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, దాత్రిక భాస్కర్, ముష్షు పటేల్, ఎన్ఎస్యుఐ నాయకులు నిఖిల్ రెడ్డి, హరీష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరసన దీక్షలు



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కొరకు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయపరమైన డిమాండ్ లు పరిష్కరించాలని శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి ద్రుపత్ కుమార్, పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు క్రిపాల్ సింగ్, ప్రధాన కార్యదర్శి కనకాపురం రవీందర్, టిటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్. రాములు, ప్రధాన కార్యదర్శి గంగ ప్రసాద్, వివిధ మండలాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం తెలుపుతూ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, గౌరవాధ్యక్షులు అష్రాఫ్ అలీ, జలంధర్ రాజు, పవిత్రం, నవీన్, హిమబిందు, రేఖ, విజయ, రజిత, స్వప్న, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీ అనుమతి కోసం ఏసీపీకి వినతి..

**టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్**



బిజెపి నాయకులు శనివారం బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ను ఏసీపి కార్యాలయంలో కలిశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మధ్య పెడుతూ 6 అబద్ధాలు 66 మోసాలకు నిరసనగా ఆదివారం ఎడపల్లి నుంచి బోధన్ వరకు జరిగే బైక్ ర్యాలీకి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుధాకర్ చారి, శ్రీధర్, ఇంద్రకరణ్, రాంచందర్, మల్లెపూల శ్రీనివాస్,నాయిని లక్ష్మణ్ గౌడ్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఎన్నికలలో గెలిచిన యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మండల వర్కింగ్ అధ్యక్షులు పాశం శివానంద్, ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్‌కి అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డికి మండల అధ్యక్షులు కనుకుంట్ల కొండల్, జిల్లా అసెంబ్లీ మండల కార్యవర్గ సభ్యులకు సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలో తీసుకువెళ్లాలని , రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం, పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.

**టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి**

# భవిష్యత్తును శాస్త్రవేత్తల సూచనల మేరకు నిర్మించుకోవాలి





**జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యావిభాగం**

నేటి ఆధునిక ప్రపంచంలో దేశ భవిష్యత్తును శాస్త్రవేత్తల సూచనల మేరకు నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. స్థానిక ఎస్ఎఫ్ఎస్ ఉన్నత పాఠశాల సుభాష్‌నగర్‌లో జిల్లా స్థాయి ఇన్స్పైర్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం, మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అభినందిస్తూ రేపటి భవిష్యత్తు అంతా శాస్త్రవేత్తల సూచన మేరకు మంచి భవిష్యత్తును నిర్మించుకోవలసిన అవసరం ఉందని, కావున విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలు చేస్తూ తన చుట్టూ ఉన్న వనరులను సంరక్షించుకునే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సైన్స్ అధికారి మాట్లాడుతూ త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహించబోయే ఇన్స్పైర్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇందులో ఇన్స్పైర్ కు సంబంధించి మొత్తం 13 ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా, సైన్స్ ఫెయిర్ కు సంబంధించి మొత్తం 14 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఒక ఉపాధ్యాయుని టిఎల్ఎం కూడా రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అండ్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్, జిల్లా సైన్స్ అధికారి కే. గంగా కిషన్, అబ్జర్వర్ పింటూ, డి సి ఈ బి సెక్రటరీ సీతయ్య, ఎస్ఎఫ్ఐ స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ జోయిస్ థామస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సురేష్, మోహన్, వాసుదేవరావు, సాయిరెడ్డి, కాంతారావు, సురేష్, నరేష్, మోహన్, ఆర్‌వీఎన్ గౌడ్, సేవాలా, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లు రేణుక, మంజుష, సుశీల్, గేమ్ సింగ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు భాషా పండితుడు గణపురం దేవేందర్, సిర్పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు భాషా పండితుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు వ్యాఖ్యతలుగా వ్యవహరించారు.

# పది సంవత్సరాలు అధికారంలోన్న బిజెపి ప్రజలను, అభివృద్ధిని పక్కన పెట్టింది

**సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో చర్చకు సవాలు చేస్తే స్పందించని నాయకులు విమర్శించడం అవివేకం**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి లేదు**

**ఉద్యమంలో కనిపించని స్మగ్లర్ రాకేష్ ఉద్యమకారులను విమర్శించడంలో అర్థం లేదు**

**ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తీరుపై ఘాటుగా స్పందించిన డిసిసి అధ్యక్షుడు మోహన్ రెడ్డి**

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



కేంద్రంలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశ ప్రజలను, అభివృద్ధిని పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని విమర్శించడం తగదని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి దేశ భవిష్యత్తును ప్రజల అవసరాలను పక్కనపెట్టి కేవలం మతం పేరుతో ముందుకు వెళుతున్న బిజెపి నాయకులు, మరి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వనరుల గురించి, నిధుల గురించి మాట్లాడని బిజెపి నాయకులు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని మానాల మోహన్‌రెడ్డి అన్నారు. 10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన మేలు గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల గురించి రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నామని ఎన్నిసార్లు సవాల్ చేసిన స్పందించని బిజెపి నాయకులు ఈరోజు విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రోజు పత్రికల్లో కనబడాలని ఆత్రుతతో ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో గౌరవ వ్యక్తులపై విమర్శలు చేస్తున్నాడని, జిల్లాకు మంత్రి వస్తే కడుపు కిందికి వంగి దండం పెట్టే రాకేష్ రెడ్డి మంత్రి చాంబర్ ను ముట్టాడిస్తాడని చెప్పడం ఆయన బుద్ధిలేనితనానికి నిదర్శనం అని అన్నారు. ఇటీవల జిల్లాకు వచ్చిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై రాకేష్ రెడ్డి పిచ్చి లేసిన కుక్క వలె మాట్లాడాడని తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడో స్మగ్లింగ్ చేసుకుంటూ ఉన్న స్మగ్లర్ రాకేష్ రెడ్డి ఉద్యమకారుడైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైన మాట్లాడడం సరైనది కాదు అని ఆయనకు గుర్తు చేశారు. రాకేష్ రెడ్డి జోకుడు కార్యక్రమాలు, లంచాలు ఇచ్చి వ్యాపారాలు చేసుకునే వ్యక్తి అని, ఇంకోసారి కాంగ్రెస్ నాయకులపై తప్పుడు మాటలు మాట్లాడితే అరికాలతో సమాధానం చెప్తామని మానాల మోహన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లాతో దగ్గర సంబంధం ఉంది కావున జిల్లాకు మూడు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేయడం జరిగిందని, అందులో ఒకటి ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, బోధన్ నియోజకవర్గంలో మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. కానీ రాకేష్ రెడ్డి చేసిందేమీ లేదు అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రజలు కట్టిన టాక్స్‌లో 100% కేంద్ర ప్రభుత్వానికి వెళ్తే అందులో రాష్ట్రానికి 30% కూడా రావడం లేదని దానిపైన రాకేష్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి మాట్లాడాలని, జిల్లాకు పసుపు బోర్డు తీసుకు వస్తానని చెప్పి ఇప్పటివరకు తీసుకురాని అరవింద్ ముందు మాట్లాడాలని ఆయన అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాలిగోటి గోటికి రాకేష్ రెడ్డి సరిపోడని, అంతర్జాతీయ స్మగ్లర్ రాకేష్ రెడ్డి అని, ఇంకోసారి కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తే తప్పుడు మాట్లాడుతూ మాటలు మాట్లాడితే పండబెట్టి తొక్కుతామని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. అంతేగాని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా సేవల అధ్యక్షులు సంతోష్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, దాత్రిక భాస్కర్, ముష్షు పటేల్, నాయకులు నిఖిల్ రెడ్డి, హరీష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
08-12-2024
8

# రిటైర్డు ఉపాధ్యాయుడు దున్నాల శ్రీనివాసరావు మృతి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు దున్నాల శ్రీనివాసరావు (65) శనివారం గుండెపోటుతో కన్నుమూశారు. ఉపాధ్యాయ వృత్తిని నిబద్ధతతో నిర్వహించిన శ్రీనివాసరావు ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. ఉర్సు, కరీమాబాద్ హైస్కూళ్లలో సుదీర్ఘ కాలం సేవలందించారు. స్థానికంగా పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పలువురు ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు, కరీంనగర్ బటాలియన్ ఏసిపి శివరామయ్య, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, కాకతీయ సేవాసమితి గౌరవ న్యాయ నిర్ణీతలు కత్తి సాంబయ్య, జక్కం దామోదర్, ఎలుగు రవి, అధ్యక్షులు మండల నరసింహా రాములు, కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్, ఆర్ యుపిపి గౌరవ అధ్యక్షులు కే.రాజా, మహేందర్, సంపేట రాఘవులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. రంగసాయిపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రభుత్వం ఆర్టిఐ కమిషనర్లను ఏర్పాటు చేయాలి

## ఏడాదైనా వివిధ శాఖలను పూర్తి చేయకపోవడం విడ్డూరం...?

## సమాన పరిపాలన జరగాలంటే అన్ని శాఖల బాధ్యులు ఉండాలి

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ



టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రగతి ని నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రగతి మాట్లాడుతూ...సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. తెలంగాణలో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, ఎర్రబెల్లి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాట మార్చడమే మీ విధానమా రేవంత్?

మొదటి పేజీ తరువాయి)..

భూసేకరణ చట్టం అమలు చేయకుండా, తక్కువ ధరకే భూములు లాక్కునే కుట్ర చేస్తున్నారని వివరించారు. తమ సమస్య పట్ల ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా కాంగ్రెస్ మాట నిలుపుకునే వరకు బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ ఉత్తర దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో బాధితులకు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేత హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం దుర్మార్గమని అన్నారు.

# యాసంగిలోనూ సన్నాలే వేయండి

మొదటి పేజీ తరువాయి)..

అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి సవాల్ చేశారు. శనివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో బ్రాహ్మణవెల్లంల-ఉదయసముద్రం ఎత్తిపోతల పథకాన్ని, దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ యూనిట్-2లో విద్యుత్తు ఉత్పత్తిని రేవంత్ ప్రారంభించారు. నల్లగొండలో వైద్య కళాశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నల్లగొండలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, ఈటల.. కేసీఆర్, బీఆర్ఎసని నకలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. "ఈటల, కిషన్‌రెడ్డి.. మీరు మారండి. దొంగల సోపతి పట్టి దొంగల బండి ఎక్కకండి.. మీకున్న గౌరవం పోగొట్టుకోకండి" అని రేవంత్ పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్క ఏడాదిలో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి పథకం ఒక్కటి అమలు చేసినట్లు నిరూపిస్తే, తనతోపాటు తన మంత్రివర్గ సహచరులందరితో కలిసి ఢిల్లీ వెళ్లి క్షమాపణ చెబుతామని సవాల్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారని, వారి హయాంలో చేసిన అప్పులను క్రమపద్ధతిలో తీర్చు తూ, ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. అధికారంలో ఉంటే ఉప్పొంగడం, లేకపోతే కుంగిపోవడం తగదని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా.. తాము జనంలోనే ఉన్నామని, ప్రజల తరఫున పోరాడామని.. కేసీఆర్‌లా ఫాంహౌసలో విశ్రాంతి తీసుకోలేదని చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన పాత్ర పోషించాలని, ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. పాలనలో లోపాలుంటే విమర్శించాలని సీఎం ఆహ్వానించారు. కాంగ్రెస్ నేతలు ఎవరూ ఇలా సభకు రాకుండా పోలేదన్నారు. నాడు ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి సభలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి సూచనలు, సలహాలిచ్చారని.. దారితప్పిన రోజు నిలదీసి పోరాడారని గుర్తుచేశారు. మా ఎమ్మెల్యేలను గుంజుకున్నా మల్లు భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహా పంచపాండవులను వెంటబెట్టుకొని మీపై ధైర్యంగా పోరాడారని, నిలదీశారని, సలహాలిచ్చారని రేవంత్ చెప్పారు.

సంక్రాంతి తర్వాత రైతుభరోసా : సంక్రాంతి తర్వాత నుంచి రైతు భరోసా ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు గుభేలుమంటాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత విద్యుత్తును కొనసాగించడమేగాక, 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలపై భారం తగ్గించేందుకు రూ.1200 గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్యశ్రీని గత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల పరిమితితో అమలు చేస్తే, కే సీఆర్ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక రూ.10 లక్షలకు పెంచామన్నారు.

# గ్రౌండ్ ఎక్స్పర్ట్స్ పై ప్రెస్ 11 జట్టు గెలుపు

## 21 బంతుల్లో 12 బౌండరీలతో 58 పరుగులు చేసిన శివ ఠాకూర్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు

## 14 బంతుల్లో 3 బౌండరీలు ఒక సిగ్జర్ తో అజేయంగా నిలిచిన శ్యాంసుందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసిసి చీఫ్ గా నియమించబడిన సందర్భంగా ఏర్పాటు చేసిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో గ్రౌండ్ ఎక్స్పర్ట్స్ జట్టుపై ప్రెస్ 11 జట్టు గెలుపొందింది. కంటేశ్వర్ లోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన గ్రౌండ్ ఎక్స్పర్ట్స్ జట్టు నిర్ణిత 10 ఓవర్లలో 101 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన ప్రెస్ లెవెన్ జట్టు ఓపెనర్లు శివ ఠాకూర్, శ్యాంసుందర్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించారు. స్ట్రైకింగ్ పొజిషన్ తీసుకున్న శివ ఠాకూర్ ఆది నుంచే దూకుడుగాడుతూ బౌండరీల వర్షం కురిపించాడు. ఈయన కేవలం 21 బంతుల్లో 12 బౌండరీలతో 58 పరుగులు చేసి అజయంగా నిలిచాడు. అదేవిధంగా మరో బ్యాట్స్మెన్ శ్యాం సుందర్ సైతం అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించి 14 బంతుల్లో 3 బౌండరీలు ఒక సిక్సర్ తో 26 పరుగులు చేసి అజయంగా నిలిచాడు. ఇందులో భాగంగా 5 ఓవర్ల 2వ బంతిని స్ట్రైకింగ్ లో ఉన్న శ్యాంసుందర్ సిక్సర్ కొట్టి 107 పరుగులు చేసి ఘనంగా విజయం సాధించారు. దీంతో ప్రెస్ లెవెన్ జట్టు పది వికెట్ల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. ఈ మ్యాచ్లో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించిన శివ ఠాకూర్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ప్రకటించారు. ప్రెస్ 11 జట్టుకు రాజ్ కుమార్ కెప్టెన్ గా వ్యవహరించారు.

# మెనూ చార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాన్ని ఎలా పెడతారు

## యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్నప్పటికీ మెనూ చార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాన్ని ఎలా అందిస్తారని యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ 2వ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు బైరి సాయమ్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 వేల పైచిలుకు పాఠశాలలో 54 వేలమంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారని నాణ్యమైన భోజనం బడుగు బలహీన వర్గాల పిల్లల పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంచి పేరు తీసుకురావటంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కానీ ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస గుర్తింపు ఇవ్వకుండా విద్యార్థులకు సరిపడా కార్మికుల సంఖ్యను పాఠశాలల్లో పెంచకుండా కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా, మెనూ ప్రకారం చార్జీలు పెంచకుండా కార్మికుల శ్రమను దోచుకోవటంతో పాటు ఆర్థికంగా అప్పుల పాలు చేసే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారన్నరు. రాష్ట్రంలో ఎక్కడో ఒక ప్రాంతంలో ప్రభుత్వం పంపిన నాణ్యత లేని బియ్యం వల్ల పిల్లలు అనారోగ్యం పాలు అవుతే దానిపై విచారణ జరపకుండా మధ్యాహ్న భోజన ఏజెన్సీలను తొలగించడానికి పాల్పడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఒక టీ తాగాలంటే 10 రూపాయల ఖర్చు అవుతున్న పరిస్థితుల్లో ఆరు రూపాయలకు నాణ్యమైన భోజనాన్ని ఏరకంగా వండి పెడతారని ప్రశ్నించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయల మెనూ చార్జి పెంచడంతోపాటు ఎన్నికల హామీలో భాగంగా 10,000 రూపాయల వేతనాన్ని అమలు చేయాలని ఆశ, అంగన్వాడి కార్మికుల వలె మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫారాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, మధ్యాహ్న భోజనం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, మహాసభలో నాయకులు హనుమాన్లు, నాగలక్ష్మి, రూప, గంగామణి, రమ్య, గంగాధర్, సవిత, కవిత, గౌస్, 24 మండలాల మధ్యాహ్న భోజన నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి అభినందనలు

## తెలిపిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:



కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందించారు. స్కూల్ గేమ్స్, ఫెడరేషన్ గేమ్స్, రాష్ట్ర స్థాయి కరాటే ఫైనల్ పోటీలో అండర్ -17 బాలికల విభాగంలో ప్రథమ స్థానం పొంది, గోల్డ్ మెడల్ సాధించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం ప్రాంతానికి చెందిన బక్కెర శ్రీహరిణి ని శనివారం మడికొండలో ఐటీ, కమ్యూనికేషన్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు లు వారి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ మెడలో వేసి, ప్రశంసపత్రం అందజేసి, అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే విద్యార్థిని, వారి తల్లితండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, వర్దన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న ఎన్నారై పూర్ణచందర్ రావు

## వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలకు లక్ష రూపాయలు విరాళం అందజేత

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:




తను పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాలకు తన వంతుగా సహకారం అందించాలని మంచి ఉద్దేశంతో వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ పాఠశాలకు ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు నైట్ వాచ్ మెన్ లేకపోవడంతో పాఠశాల వేళల అనంతరం కొందరు పోకిరిలు పాఠశాలలో ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వార్త కథనాలు ప్రచురం కావడంతో అరకొర వసతుల మధ్య విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని గ్రామంలోని తన స్నేహితులు బొజ్జ సురేందర్, యాంసాని శ్రీధర్ ల ద్వారా తెలుసుకున్న పట్టణ ప్రముఖులు అల్లమనేని మోహన్ రావు పెద్ద కుమారుడు ఎన్ఆర్ఐ అల్లమనేని పూర్ణచందర్ రావు తను విద్యను అభ్యసించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సహకారం అందించాలనే ఆలోచనతో దాతృత్వాన్ని చాటుకున్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒక లక్ష రూపాయల విలువగల సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్, ఎన్ సీసీ క్యాటిడేట్స్ విద్యార్థులకు అవసరమయ్యే వస్తువులను అందించేందుకు కావలసిన ఆర్థిక సహ్హాయాన్ని చెటక్కు రూపంలో ఎన్నారై పూర్ణచందర్ రావు సహాయం అందించారు. తన స్నేహితుల ద్వారా కూడా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నారై పూర్ణచందర్ రావు విద్యార్థులతో మాట్లాడుతూ తాను ఒకప్పుడు ఇదే పాఠశాలలో చదువుకొని జ్ఞానవంతుడిగా ఎదిగి అమెరికాలో ఉద్యోగం చేస్తున్నానని అన్నారు. పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని ఇంగ్లీష్ మీడియంలో చక్కగా బోధిస్తున్నారని అభినందించారు. విద్యార్థులంతా మంచిగా చదువుకోవడంతోపాటుగా ఎన్ సిసి ఆటలలో చురుకుగా పాల్గొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగ అనిల్ మాట్లాడుతూ పాఠశాలకు సహకారం అందించిన పూర్ణచందర్ రావు కుటుంబాన్ని అభినందించారు. ముందు ముందు స్నేహితుల ద్వారా సహకారం అందించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమణారావు, ఎన్సిసి కమాండర్ మనుజేందర్ రెడ్డి, పిఈటి కుమారస్వామి, ఉపాధ్యాయులు బరిగేల దేవయ్య, మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

## లబ్ధిదారులకు అందజేసిన మార్కెట్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, టౌన్ ప్రెసిడెంట్

టైమ్స్ఆఫ్ వార్త- వర్ధన్నపేట:



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్ లు పంపిణీ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్ లు హాజరై లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్దన్నపేట పట్టణానికి చెందిన 16మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమ్మెట సుదీర్ గౌడ్, నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, బెజ్జం పాపారావు, దుబ్బాక శివ కుమార్, విలాసారపు వెంకట్, షబ్బీర్, బక్కతట్ల రాజు కుమార్, గోధుమల విక్రమ్, ఆరెల్లి ప్రభాకర్, గుడిబోయిన కిరణ్, కొండేటి మధుకర్, ముంజ కృష్ణ, నీరటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ హైదరాబాద్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు అభిజిత్ యాదవ్ వివాహ మహోత్సవానికి హాజరైన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్‌లతోపాటు తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ హాజరై వధూవరులను దీవించారు. టైమ్స్ఆఫ్ వార్త - యాదాద్రి

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066